మిర్చి పంట పరిశీలన

వేమనపల్లి, డిసెంబరు 2 : మండలంలోని ఒడ్డుగూడెం, గోదుంపేట శివారులోని మిర్చి పంటను మంగళవారం మండల వ్యవసాయాధికారి వీరన్న సందర్శించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఏమైనా సందేహాలుంటే వ్యవసాయాధికారులను సంప్రదించాలన్నారు. ఇక్కడ ఏఈవో రుక్సార్ సుల్తానా, రైతులున్నారు.

బియ్యం అందజేత

భీమారం, డిసెంబర్ 3 మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న వడ్లకొండ చిన్న పోశం తల్లి మల్లమ్మ ఇటీవల మరణించగా బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, జీఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు రాజారమేశ్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి క్వింటాల్ బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుడిమల్ల వెంకన్న, దుర్గం లాజర్, సుంకరి భూమేశ్, సుంకరి గోపాల్, జలంపల్లి తిరుపతి, మహేందర్ తదితరులున్నారు.

పోలీసుల తనిఖీలు

దహెగాం, డిసెంబర్ 3: మండలంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారు జామున ఎస్ఐ కందూరి రాజు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మర తనిఖీలు చేశారు. మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తనిఖీలు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

శాంతి భద్రతల కోసమే కార్డన్ సెర్చ్

పెంచికల్ పేట్, డిసెంబర్ 3 : శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ నిర్వహించామని ఎస్ఐ కొమురయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని అగర్ గూడలో ఎస్పీ, కాగజ్‌నగర్ డీఎస్పీ ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి గ్రామంలో కాటన్ చర్చ్ నిర్వహించారు. పోలీస్ సిబ్బంది, గ్రామస్తులున్నారు.

పెండింగ్ నిధులను విడుదల చేయాలి

మందమర్రి రూరల్, డిసెంబర్ 3: పెండింగ్ లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలని మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంపీడీవో రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ మండలాధ్యక్షుడు ఆసంపల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు చిలుముల రాజు కుమార్, బచ్చలి కిషోర్, ఆసంపల్లి అఖిల్, అనిల్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, **PADGELWAR PRAVEEN** (Old name) S/o. **PADGELWAR, VISHWANATH,** R/o. H.No.3-9-129, Brahmanwada, Adilabad is hereby change my Name as **"PADAGELA PRAVEEN"** (New Name) as per my all Indentification proofs. holding Passport No.**G0774736**, Dt. 15-11-2006 to 14-11-2016 issued at Hyderabad Po. Hence Declared.

డాక్యుమెంట్ పోయినది

నా పేరు మల్లెల శ్రీధర్ తండ్రి లచ్చన్న గ్రా॥ కజ్జర్ల, మం॥ తలమడుగు, జిల్లా ఆదిలాబాద్. నా యొక్క డాక్యుమెంట్స్ నెం.1)5541/2019, 2) 1174/2015, 3) 8183/2018 మావల నుండి ఆదిలాబాద్ వెళ్ళే మార్గంలో పడిపోయింది. ఎవరికైనా దొరికినచో సంప్రదించండి. సెల్: 63051 13596

CHANGE OF NAME

★I, **SHAMA BARKAT JIWANI, W/o.** Arif Jiwani, R/o. 1-78/1, Gudihathnoor, District: Adilabad, TS-504 308. Changed My Name as SHAMA JIWANI.
NT-326841

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం

200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి

50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

కోటపల్లి మండలంలో ఎమ్మెల్యే పర్యటన

కోటపల్లి/జైపూర్, డిసెంబర్ 3 : కోటపల్లి మండలంలో చెన్నూర ఎమ్మెల్యే గడ్డం వివేక్ పర్యటించారు. అరునగుట్ట, రాపనపల్లి, దేవులవాడ, రాంపూర్, పారుపల్లి, రొయ్యలపల్లి, ఆలుగామ, జనగామ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జనగామలో మదనపోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. ఇక్కడ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు. జైపూర్ మండలంలోని టేకుమట్లలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కలెక్టర్ కుమార్‌దీపక్‌తో కలిసి పర్యటించారు. టేకుమట్లలోలో బాలుడి కుటుంబానికి వివేక్ చేతులమీదుగా చెక్కును అందించారు. ఇక్కడ నాయకులు ఫయాజ్, శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపడం అభినందనీయం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 3:రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. నవంబర్ 29, 30, ఈ నెల 1 తేదీల్లో ఆర్మూర్‌లో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో జిల్లా గిరిజన క్రీడా పాఠశాల విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచారని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి మీనారెడ్డి, శిక్షకులు రవి సాగర్, విద్యార్థులున్నారు.

రాజకీయ పార్టీలు సహాయకుల జాబితా అందించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 3 : ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కోసం రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి సహాయకుల జాబితాను అందించాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ ఆర్డీవో అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక ఓటర్ జాబితా సవరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రత్యేక ఓటర్ జాబితా సవరణలో భాగంగా వచ్చిన దరఖాస్తులను ఈ నెల 24వ తేదీలోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

బ్యాంకు రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలి

దండేపల్లి, డిసెంబర్3: బ్యాంకు రుణాల లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని డీఆర్‌డీఏ డీపీఎం సంజీవ్ అన్నారు.2024-25 సంవత్సరానికి గాను మండలంలోని మామిడిపెల్లి గ్రామానికి చెందిన వీవోఏ సభ్యుడు కొప్పు లింగయ్య 150శాతం లక్ష్యాన్ని పూర్తి చేసినందుకు గాను మంగళవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో సన్మానించారు. ఇక్కడ ఏపీఎం బ్రహ్మయ్య, సీసీలు అశోక్, కొమురవెల్లి, తిరుపతి, సురేందర్, జనార్ధన్, లావణ్య, మహిళా సమాఖ్య మండల అధ్యక్ష, కార్యదర్శులు అల్లంల అనిత, పేరం రజిత, వీవోఏలోలు అనంతలక్ష్మి, భూలక్ష్మి, సత్తయ్య, తిరుపతి, తదితరులున్నారు.

విద్యార్థుల మానసిక స్థితి గతులను పర్యవేక్షించాలి

నస్పూర్, డిసెంబరు 3 : ఇంటర్మీడియట్ విద్యార్థుల మానసిక స్థితి గతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్యతో కలిసి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థుల శారీరక పరిస్థితి, మానసిక ప్రవర్తనలను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో టెలీమానస్ ద్వారా మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ డీ ఆడిక్ట్, పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన ఇతర మానసిక సమస్యలపై వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. 14416 నంబర్ ద్వారా టెలీమానస్ సేవలు పొందవచ్చని, విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీ ప్రణాళికతో ఫలితాలు సాధించాలి

కాగజ్‌నగర్ రూరల్,డిసెంబర్ 3: జిల్లాలోని ఇంటర్మీడియట్ ప్రభుత్వ కళాశాలల్లో పకడ్బందీ ప్రణాళికతో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్యాణి అన్నారు. కాగజ్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫలితాలపై ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వ కాళాశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతి రోజూ కళాశాలకు హాజరయ్యేలా చూడాలన్నారు. పరీక్షలకు ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.

స్ట్రాంగ్ రూంల వద్ద కట్టుదిట్టమైన భద్రత

హాజీపూర్, డిసెంబర్ 3: పెద్దపెల్లి పార్లమెంట్ నియోజకవర్గంతోపాటు దాని పరిధిలోని మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాలకు సంబంధించి ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఈ ప్రాంతాన్ని నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ముల్కల్లలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా ఏర్పాట్లను మండల తహసీల్దార్ శ్రీనివాసరావు దేశ్‌పాండేతో కలిసి మంగళవారం పరిశీలించారు.

పరిశుభ్రత విద్యార్థులకు అవగాహన కల్పించాలి

నస్పూర్, డిసెంబరు 3 : ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్, ప్రభుత్వ దవాఖాన పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఇక్కడ అధికారులు రవీందర్‌రెడ్డి, రాజేశ్వరి, నాగేశ్వర్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 3: జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న మోహిబ్, ఇంటర్మీడియట్ చదువుతున్న స్వప్న ఎస్జీఎఫ్ అండర్ 17 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మహేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పీఈటీ తిరుపతి తో కలిసి విద్యార్థులను అభినందించారు.

'గ్యారెంటీలతో గారడీ చేస్తున్న కాంగ్రెస్'

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 3: రాష్ట్రంలో కాంగ్రెస్ 6 అబద్ధాలు, 66 మోసాలతో గ్యారెంటీల గారడీ చేస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఏం చేసిందని విజయోత్సవాలు జరుపుకుంటున్నారని విమర్శించారు. సమావేశంలో బీజేపీ జిల్లా నాయకులు విశాల్, అరుణ్, ప్రసాద్ గౌడ్, తదితరులున్నారు.

ఆశ్రమ పాఠశాల హెచ్ఎంను సస్పెండ్ చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 3: కౌటాల మండలం మొగడ్దగాడ్ ఆశ్రమ పాఠశాల హెచ్ఎంను సస్పెండ్ చేయాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఏవో మధూకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హెచ్ఎంను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడ డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొడిసెల కార్తీక్, గేడం టికనంద్, కేపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, శ్రావణి, శ్రీకాంత్ తదితరులున్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

కాసిపేట, డిసెంబర్ 3 : సింగరేణి ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని కాసిపేట 2 ఇంక్లైన్ గని మేనేజర్ గొడిశెల లక్ష్మీనారాయణ సూచించారు. మంగళవారం మందమర్రి ఏరియాలోని కాసిపేట 2 ఇంక్లైన్ గనిలో 2024-25 సంవత్సరానికి వివిధ కేటగిరీలలో యాక్టింగ్ చేసిన ఉద్యోగులకు ప్రమోషన్ ఆర్డర్లను గని మేనేజర్ గొడిశెల లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ గొల్ల శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాంతాచారికి ఘన నివాళి

కాగజ్‌నగర్: శ్రీకాంతాచారి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాగజ్‌నగర్, డిసెంబర్ 3: కాగజ్‌నగర్ పట్టణంలోని కోసిని గ్రామ పంచాయతీ పరిధిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాసంలో మంగళవారం ఉద్యమంలో అసువులుబాసిన శ్రీకాంతాచారి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు, ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కోశాధికారి మోయిన్ అలీ, నాయకులు నక్క మనోహర్, రాజ్‌కుమార్, నరేందర్, బాబర్, హన్మంతు, తదితరులున్నారు.

సీసీసీ నస్పూర్ : శ్రీకాంతాచారికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ యూత్ నాయకులు

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 3: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాట ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని సీసీసీ నస్పూర్‌లో నిర్వహించారు. నస్పూర్ కాలనీలో నస్పూర్ పట్టణ బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి కాటం రాజు ఆధ్వర్యంలో శ్రీకాంతచారి చిత్రపటానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుల ప్రశాంత్, గుమ్ముల ప్రవీణ్, ఎర్రోళ్ల నరేశ్, మహేశ్,తదితరులున్నారు.

కనుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ

అయ్యప్ప పడిపూజలో స్వాములు

హాజరైన మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, అయ్యప్ప స్వాములు

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 3: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్లో మంగళవారం రాత్రి అఖిల భారత అయ్యప్ప ధర్మప్రచార సభ (మంచిర్యాల) ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ, కోటి పుష్పాభిషేక కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. శభరిమలై మాలికపురోత్తమ మేల్ శాంతి తిరుమేణి నంబూద్రి గురుస్వామి నిర్వహించిన కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అయ్యప్ప నామస్మరణతో ఆ ప్రాంగణమంత మారుమోగింది.

ఆశ కార్యకర్తల ధర్నా

దహెగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలు

దహెగాం,డిసెంబర్ 3: తమ డిమాండ్ల పరిష్కరించాలని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట మంగళవారం ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వితని పత్రాన్ని వైద్యాధికారి అశ్వినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తల మండలాధ్యక్షురాలు నాగుల శోభ, సభ్యులున్నారు.

కాగజ్‌నగర్ రూరల్, డిసెంబర్ 3: కాగజ్‌నగర్ పట్టణంలో నౌగాం బస్తీ, సర్‌సిల్క్, బట్టుపల్లి, ఈస్‌గాం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆశ కార్యకర్తలు ధర్నా నిర్వహించి వైద్యాధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు, తదితరులున్నారు.

ఆటో బంద్‌ను జయప్రదం చేయండి

రెబ్బెనలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

రెబ్బెన, డిసెంబర్ 3: ఆటో, క్యాబ్, టాక్సీ డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 7న ఒకరోజు నిర్వహించ తలపెట్టిన బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ పిలుపునిచ్చారు. రెబ్బెన మండల కేంద్రంలో మంగళవారం ఆటోడ్రైవర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీల అమలుకు పోరాటం చేయాలని, ఆటోమోటర్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఆటోడ్రైవర్ల రూ.12వేల హామీ నెరవేర్చాలని కోరారు. సమావేశంలో నాయకులు బొంగు నర్సింగరావు, మోడెం రాజాగౌడ్, వెంకటేశ్వర గౌడ్, కిషోర్, మహేశ్, నారాయణ, జగన్, శ్రవణ్, రవి, శ్యాం, ప్రసాద్, మల్లేశ్, మోహన్, చోటుతోపాటు పలువురు పాల్గొన్నారు.

మున్సిపల్ వాహనంలోని పెట్రోల్ చోరీ ?

వాహనం నుంచి బయటకు తీసిన నీసాలను పరిశీలిస్తున్న సానిటరీ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 3: మంచిర్యాల మున్సిపాలిటీకి చెందిన చెత్త వాహనం నుంచి పెట్రోల్ దొంగతనానికి గురైనట్లు, సంబంధిత వాహన డ్రైవరే ఈ పని చేశాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ కార్యాలయంలో చెత్త వాహనాలను పార్కింగ్ చేసే సమయంలో డ్రైవర్ సీటు కింద ఐదు లీటర్ల పెట్రోల్ బాటిళ్లను సంచిలో వేసి ఉండడాన్ని గమనించిన స్థానికులు అధికారులకు సమాచారమిచ్చారు. డ్రైవర్ కారులో పోసుకునేందుకు పెట్రోల్‌ను కొనుక్కున్నానని ఒకసారి, కారు కిరాయి ఉందని మరోసారి చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్‌ను వివరణ కోరగా, ఈ సంఘటనపై శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

హెచ్ఐవీపై అవగాహన ఉండాలి

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 3: హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై ప్రతిఒక్కరికి అవగాహన ఉండాలని మంచిర్యాల జిల్లా వైద్యాధికారి హరిశ్ రాజ్ అన్నారు. ప్రపంచ హెచ్ఐవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 1న జిల్లాలోని వివిధ పాఠశాల, కళాశాల విద్యార్థులకు వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన, ఎస్ఏ రైటింగ్, మాక్ వాకింగ్ వివిధ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో డీపీవో డీఎంహెచ్‌వో డా.సుధాకర్ నాయక్, ఎన్‌సీడీ పీవో ప్రసాద్, ఏఏఎం పీవో అనిల్, డెమో వెంకటేశ్వర్లు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుజాత, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

11లోగా ఓపెన్ ప్రవేశాలకు గడువు.

దండేపల్లి, డిసెంబర్3: 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రత్యేక ప్రవేశాలు పొందేందుకు ఈనెల 11లోగా గడువు ఉందని దండేపల్లి ఉన్నత పాఠశాల సమన్వయకర్త ఎన్.శ్రీనివాస్, సహాయ సమన్వయ కర్త సంగర్వ్ రాజేశ్వర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే చివరి అవకాశం అని ప్రవేశం పొందే అభ్యాసకులు వారి వారి నిజ ధ్రువీకరణ పత్రాలతో పాఠశాలలో సంప్రదించాలన్నారు. ప్రవేశ రుసుమును మీ సేవా, ఆన్‌లైన్ కేంద్రాల్లో చెల్లించాలన్నారు. వివరాలకు 8309769067ను సంప్రదించాలన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

మందమర్రి : నృత్య ప్రదర్శన ఇస్తున్న దివ్యాంగులు

గోలేటి సీఈఆర్ క్లబ్‌లో దివ్యాంగుల దినోత్సవం కేక్ కటింగ్‌లో బెల్లంపల్లి ఏరియా జీఎం శ్రీనివాస్

నమస్తే నెట్‌వర్క్, డిసెంబర్ 3 : జిల్లాలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. దివ్యాంగులకు చేయూతనందిస్తూ ఆదుకోవాల్సిన బాధ్యత సమాజంపై ఉందని పలువురు నాయకులు పేర్కొన్నారు. మానసిక దివ్యాంగ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బెల్లంపల్లి ఏరియాలోని గోలేటి సీఈఆర్ క్లబ్‌లో దివ్యాంగులకు వివిధ రకాల క్రీడలు నిర్వహించారు. కేక్ కటింగ్ చేసి బహుమతులు అందించారు. కార్యక్రమాల్లో ఎంఈవోలు, అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలకు 101 మంది గ్రూప్-4 ఉద్యోగులు

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 3: జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలకు 101 మంది గ్రూప్-4 ఉద్యోగులు నియమితులయ్యారు. ఇటీవల కొత్తగా నియమితులైన గ్రూప్-4 ఉద్యోగుల్లో సీడీఎంఏ శాఖ ద్వారా జిల్లాలోని ఏడు మున్సిపాలిటీల్లో పనిచేసేందుకు 101 మందిని నియమించారు. వీరి నియామక పత్రాలను ఈనెల 4న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పెద్దపల్లిలో అందజేయనున్నారు. మంచిర్యాల జిల్లాకు కేటాయించిన 101 మంది గ్రూప్-4 ఉద్యోగుల్లో 76 మంది వార్డు ఆఫీసర్లు, 16 మంది జూనియర్ అసిస్టెంట్లు, 9మంది జూనియర్ అకౌంటెంట్లున్నారు.

ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

శ్రీరాంపూర్, డిసెంబర్ 3 : శ్రీరాంపూర్ ఏరియా నవంబర్‌లో 88 శాతం ఉత్పత్తి సాధించిందని జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం జీఎం ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జీఎం సూర్యనారాయణ ఏరియా ఉత్పత్తి, ఉత్పదకత వివరాలు వెల్లడించారు. నవంబర్ నెల శ్రీరాంపూర్ ఉత్పత్తి లక్ష్యం 57,5200 లక్షల టన్నులకు 50,4105 లక్ష టన్నుల ఉత్పత్తి సాధించి 88 శాతంగా నమోదు చేసిందన్నారు. సమావేశంలో ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, డీవైజీఎం (పర్సనల్) అరవిందరావు, రాజేశ్వర్, డీవైజీఎం చిరంజీవులు, పీఎం కాంతారావు పాల్గొన్నారు.

తామర పూలకు వెళ్లి యువకుడి మృతి

చెన్నూర్ టౌన్, డిసెంబర్ 3 : తామరపూల కోసం పెద్ద చెరువులోకి వెళ్లి యువకుడ మృతి చెందాడు. చెన్నూర్ పట్టణంలోని పెద్ద చెరువులో తామర పూల కోసం వెళ్లిన బట్టిగూడెం కాలనీకి చెందిన పందుల రమేశ్ అడుగుభాగాన ఉన్న తీగల వేరు నుంచి తొలగించే క్రమంలో అందులో చిక్కుకొని అక్కడికక్కడే చనిపోయాడు. స్థానికులు గమనించి వెలికి తీయగా అప్పటికే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రమేశ్‌కు భార్య, ముగ్గురు ఆడపిల్లలున్నారు. రమేశ్ మృతితో బట్టిగూడెం కాలనీలో విషాదం నెలకొంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో ఒకరి..

భీమారం, డిసెంబర్ 3 : కూతురు ఇంటికి వచ్చిన తండ్రి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల వివరాలిలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా వెల్ది గ్రామానికి చెందిన పప్పు చంద్రమౌళి (53) కూతురు అనుషాను జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన రంజిత్‌కు మూడు సంవత్సరాల క్రితం ఇచ్చి వివాహం చేశారు. రంజిత్ వృత్తి రీత్యా ఆర్ఎంపీ కాగా, భీమారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కాలనీలో ఇల్లు కొనుగోలు చేసి దాని ముందే బిల్డింగ్ కట్టుకున్నారు. ఐరన్ రాడ్‌ను మంగళవారం బాలుడు కొలకాని వంశీ కృష్ణ సహాయంతో తీసుకెళ్తుండగా బిల్డింగ్ పైన 11 కేవీ విద్యుత్ తీగలకు తగిలాయి. దీంతో విద్యుత్‌షాక్‌కు గురైన చంద్రమౌళిని చెన్నూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించగగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలుడికి స్వల్ప గాయాలు కాగా ఒక ప్రైవేటు దవాఖానలో చికిత్స అందిస్తున్నారు. అల్లుడు రంజిత్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్వేత తెలిపారు.

పెళ్లికి నిరాకరించాడని యువతి..

బెల్లంపల్లి, డిసెంబర్ 3 : ప్రేమ